తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను నందీనగర్‌లోని ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ



రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భాగంగా కేపీహెచ్‌బీ కాలనీలో తెలంగాణ తల్లికి పూలతో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శిరీషాబాబురావు, సురేశ్‌రెడ్డి

జేఎన్‌టీయూహెచ్ వర్సిటీలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో రెక్టార్ విజయ్‌కుమార్‌రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వర్‌రావు, ప్రిన్సిపాల్ వెంకటనర్సింహారెడ్డి, తదితరులు...

కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో జడ్సీ అభిలాష, డీసీలు రమేశ్, కృష్ణయ్య, ఎస్ఈ చిన్నారెడ్డి, ఈఈలు సత్యనారాయణ, గోవర్ధన్, ఏఎంసీ శ్రీకాంత్‌రెడ్డి , ఉద్యోగులు, సిబ్బంది

కేపీహెచ్‌బీ కాలనీలో కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు, బీఆర్ఎస్ పార్టీ నేతలు...



రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భాగంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి.. గౌరవ వందనం చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌కుమార్, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, తదితరులు

గన్‌పార్క్ వద్ద శేరిలింగంపల్లి నియోజకవర్గ పార్టీ శ్రేణులు, కార్పొరేటర్లతో కలిసి అమరులకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

రాష్ట్రాభివృద్ధి ఘనత కేసీఆర్‌దే..

- ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు
- పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ, కార్పొరేటర్లు
- పలు ప్రాంతాల్లో జాతీయ జెండాల ఆవిష్కరణ... తెలంగాణ తల్లి, జయశంకర్ సార్లకు నివాళులు

కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 2 : పోరాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని.. పదేండ్లలో కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరం, ఎమ్మెల్సీ కుర్మయ్యగారి నవీన్‌కుమార్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం కేపీహెచ్‌బీ కాలనీలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆనంతరం ఈ నెల 5న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్లు, పార్టీ శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో నంబర్ వన్‌గా నిలిచిందన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిని, సంక్షేమ పథకాలను కొనసాగించి ఆదర్శవంతమైన పాలన అం దించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జూపల్లి సత్యనారాయణ, పగుడాల శిరీషాబాబురావు, డివిజన్ అధ్యక్షుడు సంతోష్, బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- కేపీహెచ్‌బీ కాలనీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ కాలనీ 9వ ఫేజ్, టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెం డాను ఎగురవేశారు. కాలనీ 3వ ఫేజ్‌లోని జయశంకర్‌సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సాయిబాబా చౌదరి, జనగాం సురేశ్ రెడ్డి, రాజేశ్‌రాయ్, వెంకట్‌రెడ్డి, నాగేశ్వర్ రావు, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.
- బాలాజీనగర్ కార్పొరేటర్ పగుడాల శిరీషాబాబురావు ఆధ్వర్యంలో కార్పొరేటర్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. కేపీహెచ్‌బీ కాలనీలోని తెలంగాణ తల్లి విగ్రహానికి ఎమ్మెల్యే కృష్ణారావుతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.
- బాలానగర్ : ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ పార్టీ శ్రేణులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. బాలానగర్ డివిజన్‌లో కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి, ఫతేనగర్ డివిజన్‌లో కార్పొరేటర్ సతీశ్ గౌడ్ పలుచోట్ల తెలంగాణతల్లి విగ్రహాల వద్ద నివాళులర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు.
- మియాపూర్: ఎందరో అమరుల బలిదానం... మడమ తిప్పని ఉద్యమ నాయకుడు, తొలి సీఎం కేసీఆర్ రాజీలేని పోరాటంతో స్వరాష్ట్ర కల సిద్ధించిందని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆదివారం ఎమ్మెల్సీ నవీన్‌కుమార్, మధు, కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, జూపల్లి సత్యనారాయణ, మంజుల రఘునాథ్‌రెడ్డి, మాధవరం రోజా దేవిరం గారావు, మాజీ కార్పొరేటర్లు సాయిబాబా , రంగారావు, పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నేతలు, డివిజన్‌ల అధ్యక్షులు పాల్గొన్నారు.
- మాదాపూర్: హఫీజ్‌పేట్ డివిజన్ హుడా కాలనీలోని హోప్ ఫౌండేషన్ కార్యాలయం వద్ద హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు ప్రవీణ్‌రెడ్డి, సుధాకర్ గౌడ్, శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి ఉన్నారు.
- మూసాపేట: రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మూసాపేట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో డివిజన్ బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు శ్రీనివాస్, సీనియర్ నాయకులు రవీందర్, చంద్రశేఖర్, వెంకటేశ్‌గౌడ్, కర్క స్వామి, బాబురావు, తుకారం, విష్ణు, శివశంకర్, రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్‌లోని 8వ పోలీసు బెటాలియన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం చేస్తున్న కమాండెంట్ సీ సన్నీ , అధికారులు

ఓల్డ్‌బోయిన్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

గచ్చిబౌలి నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ హాస్పటాలిటీ మేనేజ్‌మెంట్ (నిథిమ్)లో జెండావిష్కరణ కార్యక్రమంలో పర్యటక శాఖ డైరెక్టర్, నిథిమ్ ఇన్‌చార్జి డైరెక్టర్ నిథిల

బాలానగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

శేరిలింగంపల్లి వార్డు కార్యాలయంలో జెండావందనం చేస్తున్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, రాజుయాదవ్ తదితరులు

ఫతేనగర్‌లో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ సతీశ్‌గౌడ్

వైభవంగా వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు

కేపీహెచ్‌బీ కాలనీ సర్దార్‌పటేల్ నగర్‌లోని శ్రీలక్ష్మీగోదాదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ నవమ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

– కేపీహెచ్‌బీ కాలనీ, జూన్ 2

కొత్తగూడలో సైక్లింగ్ రైడ్..

వరల్డ్ బైస్కిల్ డేను పురస్కరించుకుని ఆదివారం కొత్తగూడలోని పాలపిట్ట సైక్లింగ్ పార్కులో హైదరాబాద్ బైస్కిలింగ్ క్లబ్, స్మార్ట్‌బైక్, వరల్డ్ సైక్లింగ్ అలియాన్స్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక సైక్లింగ్ రైడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ సైక్లింగ్ అలియాన్స్ మొదటి వైస్ ప్రెసిడెంట్, హైదరాబాద్ బైస్కిలింగ్ క్లబ్ చైర్మన్ డీవీ మనోహర్, హెచ్‌బీసీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణ్ రెడ్డి, సైక్లిస్ట్‌లు పాల్గొన్నారు.

– కొండాపూర్, జూన్ 2

రక్తాదానం మహోన్నతమైంది..

అల్లాపూర్, జూన్2: రక్తాదానం మహోన్నతమైందని, అంతకు మించింది ప్రపంచంలో మరొకటి లేదని బంజారాహిల్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కెల్లా వెంకట్‌రావు పేర్కొన్నారు. బంజారాహిల్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం మోతీనగర్‌లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి ఆయన హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. 50 మందికి పైగా రక్తదానం చేశారు. కార్యక్రమంలో రీజియన్ చైర్‌పర్సన్ లయన్ రోనాంకి జగన్నాథం, సెక్రటరి లయన్ కైలాస్, తదితరులు పాల్గొన్నారు.

మైహోం నవద్వీప ఫౌండేషన్ ఉదారత..

కొండాపూర్, జూన్ 2 : అనాథ బాలికలు వసతి గృహంలో నిద్రపోయేందుకు పడుతున్న ఇబ్బందులను, అలాగే..పూలు అమ్ముకునే వ్యక్తి వైద్య చికిత్స సేవల నిమిత్తం తమ వంతు సహకారం అందించి హైటెక్‌సిటీలోని మైహోం నవద్వీప ఫౌండేషన్ ఉదారతను చాటుకుంది. మేడిపల్లిలోని విజయ అనాథాశ్రమంలో ఉంటున్న 12 మంది బాలికల కోసం 6 బంక్ బెడ్‌లకు రూ. 42,000లను అందజేసినట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ తెలిపారు. అలాగే.. పూలమ్ముకునే శంకర్ ఇటీవల అనారోగ్యం పాలవ్వగా.. అతని ఆరోగ్య ఖర్చుల నిమిత్తం ఫౌండేషన్ రూ. 15,000 అందించినట్లు తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతపై అప్రమత్తంగా ఉండాలి

బాలానగర్ , జూన్ 2 : పరిసరాల పరిశుభ్రత పట్ల కాలనీలు, బస్తీల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ అధికారులు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ సమతానగర్, పీవీఎన్‌క్లేవ్‌లలో చెత్త డంపింగ్ కేంద్రాల వద్ద చెత్తను తొలగించి పెయింట్, ముగ్గులు వేయించి అదేస్థానంలో కాలనీవాసులు చెస్, క్యారమ్‌తోపాటు పలు రకాల క్రీడలను ఆడారు. ఇంటింటికి వస్తున్న ఆటోలు, రిక్షాలలో చెత్తను వేసి పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాల్సిన బాధ్యత అందరిపై ఉందని సూచించారు. కార్యక్రమంలో సమతానగర్‌కాలనీ అధ్యక్షుడు లోహిదాస్, రాంచందర్, ఉపాధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, నారాయణరావు, బాలగోపాల్, రామకృష్ణన్,వెంకట్‌రావు పాల్గొన్నారు.

శిల్పారామంలో ..

కొండాపూర్, జూన్ 2 : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను మాదాపూర్‌లోని శిల్పారామంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. శిల్పారామం ప్రత్యేక అధికారి కిషన్‌రావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతకాన్ని ఎగరవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం వేడుకల్లో భాగంగా పలువురు కళాకారులు ప్రదర్శించిన కూచిపూడి, భరతనాట్యం, కథక్, ఒడిస్సీ నృత్య ప్రదర్శనలు సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మైసూర్ నుంచి విచ్చేసిన భరతనాట్య కళాకారిణి శ్రీవిద్యా రావు, వర్ణ ఆర్ట్స్ అకాడమీ గురువులు స్మిత మాధవ, అర్చన మిశ్ర, సుస్మితా మిశ్రల బృందాల ప్రదర్శనలు అలరించాయి.

టీ - హబ్‌లో ఫ్రాక్స్‌పేస్ యాప్ ఆవిష్కరణ

కొండాపూర్, జూన్ 2 : రియల్ ఎస్టేట్ రంగంలో పారదర్శక ప్లాట్‌ఫారమ్‌ను అందించేందుకు ఫ్రాక్స్‌పేస్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు ఫ్రాక్స్‌పేస్ మేనేజింగ్ డైరెక్టర్ ఉన్నత్‌రెడ్డి అన్నారు. ఆదివారం నాలెడ్జ్‌సిటీలోని టీ – హబ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని యాప్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రీమియర్ ప్రాపర్టీలలో స్పేస్‌ను పొందాలనుకునేవారికి ఈ యాప్ ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

చెరువులో దూకిన మహిళ ...

దుండిగల్,జూన్2 : ఓ మహిళ చెరువులో దూకి గల్లంతైన ఘటన బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం..నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, బాచుపల్లిలోని రాజీవ్‌గాంధీనగర్‌కు చెందిన సంపంగి వెంకటమ్మ(45) ఆదివారం సాయంత్రం బాచుపల్లిలోని బైరుని చెరువులో దూకినట్లు పోలీసులకు సమాచారం అందింది. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ..అగ్నిమాపక సిబ్బందితో కలిసి చెరువులో గాలింపుచర్యలు చేపట్టారు. అయితే వర్షం పడటంతో ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు అందుబాటులో లేకపోవడంతో పాటు చీకటి పడటంతో సోమవారం ఉదయం మరోసారి గాలించాలని నిర్ణయించారు.

బ్యాంక్ ఉద్యోగి ఆత్మహత్య

జగద్గిరిగుట్ట, జూన్ 2 : ఆర్థిక సమస్యలతో ఓ బ్యాంక్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడు. జగద్గిరిగుట్ట పోలీసుల వివరాల మేరకు .. దేవమ్మబస్తీలో నివాసముండే బేజడ శ్రీనివాస్ (55) బ్యాంకు ఉద్యోగి. కొంతకాలంగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాడు. ఈనేపథ్యంలో ఆదివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేనిసమయంలో ఉరివేసుకున్నాడు. సమాచారం అందుకున్న పో లీసులు మృతదేహాన్ని గాంధీమార్చురీకి తరలించారు.

మెట్రోరాడ్ తగిలి ఉబర్ డ్రైవర్‌కు గాయం

మాదాపూర్, జూన్ 2: ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఉబర్ డ్రైవర్‌కు మెట్రో స్టేషన్ వద్ద ఇనుపరాడ్డు తగిలి తలకు తీవ్రగాయమైంది. మాదాపూర్ పోలీసుల కథనం ప్రకారం.. ఉబర్ డ్రైవర్‌గా పనిచేస్తున్న వెంకటేశ్ శనివారం కస్టమర్‌ను దింపేందుకు హైటెక్ సిటీ నుంచి జూబ్లీహిల్స్ వైపు వెళ్తున్నాడు. మెట్రో స్టేషన్ వద్ద సిగ్నల్ పడగా అటుగా నవద్వీప ఫౌండేషన్‌కు చెంది న సభ్యులు వచ్చి ఆగారు. ఈ క్రమంలో మెట్రో స్టేషన్ కు చెందిన ఇనుప రాడ్డు వెంకటేశ్ తలకు తగలగా గాయమైంది. వెంటనే నవద్వీప ఫౌండేషన్ సభ్యులు అతడిని సమీప దవాఖానకు తరలించారు.

వాడవాడలా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు..

దుండిగల్/కుత్బుల్లాపూర్/జగద్గిరిగుట్ట,జూన్2: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలల్లో జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ నర్సింహారావు జాతీయజెండాను ఆవిష్కరించి జెండావందనం చేశారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో కమిషనర్ రామకృష్ణారావు, డిప్యూటీ మేయర్ ధన్‌రాజు యాదవ్ జాతీయజెండాను ఆవిష్కరించి జెండావందనం చేయగా, దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ సుంకరి క్రిష్ణవేణికృష్ణ,కమిషనర్ సత్యనారాయణరావు, వైస్‌చైర్మన్ తుడుం పద్మారావు తదితరులు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో కాంగ్రెస్, బీజేపీ, వామపక్ష పార్టీల నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను సత్కరించారు

- తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు శంభీపూర్‌రాజు,బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపాలి.
- తెలంగాణ తొలిముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను దుండిగల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ నేత,కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



నిజాంపేట్ కార్పొరేషన్, ప్రగతినగర్ అమరుల స్థూపం వద్ద జరిగిన వేడుకల్లో బీఆర్ఎస్ నేతలు

దుండిగల్ మున్సిపల్ కార్యాలయంలో జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ సుంకరి క్రిష్ణవేణికృష్ణ, కమిషనర్ సత్యనారాయణరావు, గండిమైసమ్మ–దుండిగల్ తాసీల్దార్ మతిన్, తదితరులు

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్,కమిషనర్ రామకృష్ణారావు తదితరులు

గాజులరామారం సర్కిల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో డీసీ మల్లారెడ్డి తదితరులు

మూసాపేటలో జరిగిన వేడుకల్లో మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్, తదితరులు

కుత్బుల్లాపూర్ సర్కిల్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న డీసీ నర్సింహారావు తదితరులు

కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో గాలివాన బీభత్సం..

విరిగిన చెట్లు, విద్యుత్ స్తంభాలు

కుత్బుల్లాపూర్,జూన్2 : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలో ఆదివారం సాయంత్రం గాలి, వాన బీభత్సం సృష్టించింది. జీడిమెట్ల డివిజన్ పరిధిలో ఫస్ట్‌అవెన్యూ కాలనీలో చెట్లతో పాటు విద్యుత్ స్తంభం విరిగిపడింది. సుమారు అర్ధగంట పాటు గాలివాన బీభత్సవానికి ఆయా ప్రాంతాల్లోని కాలనీల్లో పార్కింగ్ చేసి ఉంచిన వాహనాలపై చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. కార్లతో పాటు డీసీఎం వాహనాలపై చెట్లు విరిగిపడడంతో పాక్షికంగా ధ్వంసం అయ్యాయి. దీనికి తోడు ప్రధాన కాలనీల గుండా వెళ్లేందుకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కుత్బుల్లాపూర్, సూరారం, సుభాష్‌నగర్, చింతల్ డివిజన్ ప్రాంతాల్లో వర్షం కురిసింది. ప్రధానంగా జీడిమెట్ల డివిజన్ ఫస్ట్ అవెన్యూ కాలనీలో గాలివాన బీభత్సవం తీవ్ర ప్రభావం చూపింది. విద్యుత్ స్తంభం విరిగిపోవడంతో కరెంట్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. పేట్‌బషీరాబాద్ విద్యుత్ అధికారులతోపాటు కుత్బుల్లాపూర్ మున్సిపల్ అధికారులకు ఫోన్లు చేసినా సకాలంలో స్పందించడం లేదని కాలనీవాసులు మండిపడుతున్నారు.

జీడిమెట్ల డివిజన్, ఫస్ట్ అవెన్యూకాలనీలో గాలివాన బీభత్సవానికి విరిగి వాహనాలపైడిన చెట్ల కొమ్మలు

PUBLIC NOTICE

"NOTICE" is hereby given that my Client, Mr. Ram Mohan Chakilam, S/o. Madusudhan Chakilam, aged about 59 Years, Occupation: Service, R/o. A-301, Jaswitha Jasmine, R. R Nagar, Kondapur, Hyderabad-500084, is intending to acquire, by way of Exchange, two Residential Flats bearing Flat Nos. 302 on the 3rd Floor and 402 on the 4th Floor situated at "Sreenidhi's Ultima", admeasuring 1,449 Square Feet of Super Built up Area each, together with UDS Land area of 47 Square Yards for each Flat (with Boundaries on the North: Open to Sky, South: Staircase, Lift & Corridor, East: Open to Sky and West: Open to Sky) and 3 Car Parking Slots, on Plot No. 8, Block No. B-2, Lahari Green Park, forming part of Sy. Nos. 541, 542, 544, 545, 547, 548, 554, 555 and 560 of Bowrampet Village, Dundigal Gandimaisamma Mandal (previously Quthbullapur Mandal), Medchal-Malkajgiri Dist (previously Rangareddy Dist), Telangana, from Mr. K. Maheswara Varma, S/o. K. Subba Raju, aged about 46 Years, Occupation: Business, R/o. 501, Plot No. MIG 95, Sreenidhi Indraprastha, Dharmareddy Colony, Phase 2, Kukatpally, Hyderabad-500085, in exchange of/for his Eastern Part of Plot No. 103, admeasuring 208.05 Square Yards and accordingly my Client entered in to Agreement for Exchange of Property with Mr. K. Maheswara Varma for the proposed Exchange transaction.

Therefore, if any Person has any right, title, interest, possession, easement, encumbrance, claim, objection, lease, mortgage, in and/or concerning the above-said two Flats, is hereby required to contact the undersigned, along with relevant documents, at the below mentioned address, within 7 Calendar days from the date of publication of this Public Notice, failing which, my Client shall proceed with the Exchange transaction after the above-mentioned period of 7 Calendar days and no objection/claim will be entertained thereafter. Date: 02-06-2024

Sd/- **S. VENKAT RAO,** Advocate
Plot No. 1, Kondapur X Road, Kondapur,
Hyderabad-500084 Cell: 98482 47466

PUBLIC NOTICE

"NOTICE" is hereby given that my Client, Mr. Abhinav Chakilam, S/o. Ram Mohan Chakilam, aged about 23 Years, Occupation: Service, R/o. A-301, Jaswitha Jasmine, R. R Nagar, Kondapur, Hyderabad-500084, is intending to acquire, by way of Exchange, one Residential Flat, bearing Flat No. 102 on the 1st Floor situated at "Sreenidhi's Ultima", admeasuring 1,449 Square Feet of Super Built-up Area, together with UDS Land area of 47 Square Yards (with Boundaries on the North: Open to Sky, South: Staircase, Lift & Corridor, East: Open to Sky and West: Open to Sky), and one Car Parking Slot, on Plot No. 8, Block No. B-2, Lahari Green Park, forming part of Sy. Nos. 541, 542, 544, 545, 547, 548, 554, 555 and 560 of Bowrampet Village, Dundigal Gandimaisamma Mandal (previously Quthbullapur Mandal), Medchal-Malkajgiri Dist (previously Rangareddy Dist), Telangana, from Mr. K. Maheswara Varma, S/o. K. Subba Raju, aged about 46 Years, Occupation: Business, R/o. 501, Plot No. MIG 95, Sreenidhi Indraprastha, Dharmareddy Colony, Phase 2, Kukatpally, Hyderabad-500085, in exchange of/for his Western Part of Plot No. 103, admeasuring 103.06 Square Yards and accordingly my Client entered in to Agreement for Exchange of Property with Mr. K. Maheswara Varma for the proposed Exchange transaction.

Therefore, if any Person has any right, title, interest, possession, easement, encumbrance, claim, objection, lease, mortgage, in and/or concerning the above said Flat, is hereby required to contact the undersigned, along with relevant documents at the below mentioned address, within 7 Calendar days from the date of publication of this Public Notice, failing which, my Client shall proceed with the Exchange transaction after the above-mentioned period of 7 Calendar days and no objection/claim will be entertained thereafter.

Date: 02-06-2024

Sd/- **S. VENKAT RAO,** Advocate
Plot No. 1, Kondapur X Road, Kondapur,
Hyderabad-500084 Cell: 98482 47466